


**మధ్యాహ్నం** 12 గం॥ కావస్తుంది.

సుభద్రమ్మ డబ్బాలో జొన్నలు పోసుకుని వసారాలో చీడీల మీద కూర్చుంది. డబ్బా గలగల్లాడిస్తూ కొద్ది కొద్దిగా జొన్నలు నేలమీద జల్లుతోంది.

డబ్బా శబ్దం వింటూనే మిద్దెమీది గూళ్ళల్లో వున్న పావురాలు కువకువలాడుతూ నేల మీద వాలుతున్నాయి. టకటక ముక్కులతో శబ్దం చేస్తూ జొన్న గింజల్ని ఆబగా తింటున్నాయి.

వాటి కోసమే చిన్న గిన్నెలో నీళ్ళు కూడా పెట్టింది. అవన్నీ సుభద్రమ్మ పెంపుడు పావురాలు. మూడు పూట్లా గింజలో, అన్నం మెతుకులో, ఇడ్లీ ముక్కలో వేస్తూ వుంటుంది. ఇంతకు ముందు ఒక్క జంట మాత్రమే వుండేది. ఇప్పుడు అవి నాలుగు రెట్లు పెరిగాయి. ఒంటరి జీవితంలో తోడు కావాలి. ఆ తోడు మనుషులే కానక్కర్లేదు. నోరు లేని మూగ జీవాలు కావచ్చు. చెట్టూ చేమ కావచ్చు. మిద్దె మీద చిన్న చిన్న గూళ్ళు ఉన్నాయి. వాటినిండా పావురాలు చేరాయి. మొన్న ఓ పావురం గుడ్డు పెట్టింది. దాన్ని పొదుగుతూ అది గూడు వదలి రాలేదు. అప్పుడు సుభద్రమ్మే మిద్దెక్కి దాని గూట్లో నూకలు, జొన్నలు చల్లింది. ఇప్పుడు ఆ గుడ్డు పొదిగి పిల్ల పావురం అయి ఎగురుతోంది. ఆ చిన్న పిల్ల గూడా ఎగురుతూ వచ్చి నూకలు తింటుంది. ఆ తల్లి పావురం తన చిన్ని ఎర్రని కళ్ళతో సుభద్రమ్మని గుచ్చీ గుచ్చి చూస్తుంది.

"అది తనని గుర్తు పట్టింది. కృతజ్ఞత కాబోలు" అనుకుంది సుభద్రమ్మ తృప్తిగా."

"కిర్రు.....ర్రు....." గేటు చప్పుడుకి తల ఎత్తింది.

పోస్టుమ్యాన్ ఉత్తరం అందించి వెళ్ళిపోయాడు.

తాడుకు కట్టి మెడలో వ్రేలాడుతున్న కళ్ళజోడు తీసి పెట్టుకుంది. ఆ ఉత్తరం పెద్ద కొడుకు దగ్గర్నుంచి.

"ఎప్పుడూ వుండే విషయాలే. కొత్తగా ఏమి వుండక పోవచ్చు" అనుకుంటూ ఉత్తరం విప్పింది.

"అమ్మా నువ్వు మా దగ్గర్నుంచి వెళ్ళి ఏడాది అవుతోంది. ఆ పల్లెలో ఒక్కర్తివి ఎన్నాళ్ళని ఉంటావే. ఇప్పుడు తమ్ముడికి కూడా ఇక్కడికే ట్రాన్స్‌ఫర్ అయ్యింది. ఈ నెల్లోనే వచ్చేస్తున్నాడు. ఆఫీసు లోను వచ్చింది. ఇంకా వాడి పొలం మీది డబ్బు కూడా వుంది కదా. దాంతో మా ఇంటికి దగ్గరే ఫ్లాట్ కొనుక్కున్నాడు. అమ్మా నువ్వు ఒక్కర్తివి అక్కడ వుంటే మాకెలా వుంటుంది? నువ్వూ ఆలోచించు. పిల్లలు కూడా నిన్ను అడుగుతున్నారు. మీ కోడలు చంద్ర కూడా నిన్ను తీసుకురమ్మని నిత్యం అంటోంది. అక్కడలా నీకు ఇక్కడ పని కూడా వుండదు. ఈ మధ్య మేం ఇక్కడ వంట మనిషిని పెట్టుకున్నాం. అన్నట్టు మీ కోడలికి ఈ మధ్య ప్రమోషన్ వచ్చింది. అందుకే ఇంటిపనికి చిన్న పిల్లని, వంట మనిషిని పెట్టుకున్నాం. వచ్చే నెల్లో టూర్ మీద మన గ్రామం దగ్గరగా వస్తున్నాను. అప్పుడు అక్కడికి వస్తాను. నువ్వు నాతో రావటానికి సిద్ధంగా ఉండు. మన ఊరి మాస్టారుగారి ద్వారా మన ఇల్లు ఎవరికైనా ఇద్దాం. అమ్మా మేం నల్గురు పిల్లలం వుండి నువ్వు అలా ఒంటరిగా పల్లెలో వుండటం నాకు బాగుండ లేదు. లోకం కోసం అయినా నువ్వు ఆలోచించాలి కదా? కొడుకులు చూడటం లేదు కాబోలు అనుకోదా లోకం? అయినా నీకు మా ఇంట్లో ఏం లోటు జరిగిందో నాకు అర్థం కాలేదు. ఈసారి నా మాట కాదనవనుకుంటున్నాను. నాతో వస్తావనే ఆశపడుతున్నాను.

ఇట్లు

రామచంద్రమూర్తి

కొత్త విషయాలు ఏమీ లేవు. పాతవే, ప్రతిసారి రాసే అంశాలే ఈసారి రాశాడు.

సుభద్రమ్మ ఉత్తరం పక్కన పెట్టి మళ్ళీ జొన్నల డబ్బా తీసి పావురాలకి గింజలు చల్ల సాగింది.

సుభద్రమ్మ భర్త గతించాడు. ఆ తరువాత ఊళ్ళో వున్న పొలాలు అమ్మేశారు. ఇల్లు మాత్రం అమ్మ లేదు. ధర రాలేదు. కొన్నాళ్ళు సుభద్రమ్మ పట్నంలో పెద్ద కొడుకు దగ్గరే ఉంది. నాలుగు బెడ్‌రూముల ఫ్లాట్ పెద్ద కొడుకుది. సుభద్రమ్మకి ఓ గది కేటాయించారు. పెద్ద కోడలు ఉద్యోగస్తురాలు కావటంతో కొంచెం ఇంటి పని వుండేది సుభద్రమ్మకి. అయినా పల్లెటూర్లో పాడిపంటలు, కలివిడి సంసారం అయిన అత్తింట్లో




చాకిరితో పోలిస్తే, ఆ పాటి పని సుభద్రమ్మకి ఎక్కువ కాదు. చిన్న కొడుకు కోడలు కూడా ఉద్యోగస్తులే. అయినా అక్కడ కూడా పెద్దగా పని వుండేది కాదు సుభద్రమ్మకి. కూతురు కూడా రమ్మంది. అయినా సుభద్రమ్మకి ఇష్టం లేక వెళ్ళలేదు. ఆఖరి కొడుకు సింగపూర్‌లో ఉద్యోగం అక్కడే ప్రేమించి పెళ్ళి చేసుకుని స్థిరపడ్డాడు. ఎవరి దగ్గరున్నా సుభద్రమ్మ తన డబ్బే ఖర్చు పెడుతుంది. "నా ఖర్చుకి వుంచండి" అంటూ ఇస్తుంది. కొడుకు కోడలు వద్దనేవారు. అయినా ఇచ్చేది. సుభద్రమ్మ దగ్గర డబ్బుంది, భర్త ప్రభుత్వ ఉద్యోగి కావటంతో నెలనెలా ఐదు వేల పైన పెన్షన్ వస్తుంది. పుట్టింటి వారు పసుపు కుంకం కింద రాసిన రెండెకరాల పొలం మీది డబ్బు అన్నగారు తెచ్చి ఇస్తాడు. తల్లిని పోషించలేని స్థితిలో కొడుకులు లేరు. ఇబ్బడి ముబ్బడి ఆదాయం వాళ్ళది. సుభద్రమ్మకి డబ్బు సమస్య కాదు. కొడుకుల ఇళ్ళల్లో వుంటే బొత్తిగా తోచేది కాదు. కొడుకు కోడలు ఆఫీసులకి, మనుమలు స్కూళ్ళకి వెళ్ళిపోతే ఒంటరిగా వుండాల్సి వచ్చేది. పని మనిషి లేదు టీ.వి. కాలక్షేపం. ఆఫీసులు అయి ఇంటికి వచ్చాక కూడా ఎవరి బిజీలో వాళ్ళు వుండేవారు. పిల్లలకి పరీక్షలు, హోం వర్కు, ఆటలు. కోడలు ఇంటి పని స్నేహితుల ఫోన్లు. కొడుకు డిటో. ఈ పరిస్థితిలో సుభద్రమ్మ పదిమంది మధ్య వున్నా ఒంటరి తనంతో బాధపడింది. చిన్న కొడుకు దగ్గరకి వెళ్ళినా అదే పరిస్థితి. కూతురు దగ్గరకి వెడితే చాలా మొహమాటంగా వుండేది. అల్లుడి ముందు స్వతంత్రంగా తిరగలేకపోయ్యేది. ఎక్కడికి వెళ్ళినా అది తన చోటు కాదు అనిపించేది. అందుకే స్వగ్రామం తిరిగి వచ్చేసింది. ఇల్లు అమ్మ లేదు. ఆరు గదుల మిద్దె. చుట్టూ అతి విశాలమైన ఖాళీ స్థలం. అంతా పాడు పడిపోయింది. గబ్బిలాలు చేరాయి. గంపెడు సంసారంతో పాడి పంటతో నిత్యకళ్యాణంలా వుండే ఆ ఇల్లు, అలా దీపం లేకుండా పాడుబడటం చూసిన సుభద్రమ్మ గుండె చెరువు అయ్యింది. భర్త పోవటంతోనే ఆ ఇంటి కళ తప్పిందేమో అనిపించింది.

"సుభద్రా మన చివరి రోజుల్లో హాయిగా మన ఇంట్లోనే ఉందాం. కొడుకుల దగ్గరుండి పరాయి వాళ్ళల్లా బ్రతికేకంటే మనింట్లో స్వతంత్రంగా బ్రతకటమే నాకిష్టం. నువ్వేమంటావ్" అనేవాడు భర్త.


"హాయిగా మనింట్లోనే మనం వుందాం. అంతగా చూడాలనిపిస్తే వాళ్ళే ఇక్కడికి వచ్చి నాల్గు రోజులుండి వెడతారు" అనేది సుభద్రమ్మ.

"తన భర్త తనని ఒంటరిని చేసి వెళ్ళిపోయాడు. అలా అని తను కూడా ఈ గూడు వదలాలా? ఎప్పుడూ ఒకరి ఆధారంలో ఒకరి వెంట నడవటమేనా? తనకంటూ ఒక ఇష్టం, ఒక చోటు,

**స్వీట్ నథింగ్స్**

ఫర్దీన్‌కీ నాకు మధ్య ఏదో... ఏదేదో వుందని పుకార్లు పుట్టించారు. అంత సీనేంలేదు. నన్ను చూసి చాలా మంది ఆశ పడ్డట్టే ఫర్దీన్ కూడా ఆశపడ్డాడు. ఇందులో తప్పేముంది? ఆశపడ్డ మగవాళ్ళందరికీ అందుబాటులో వుంటాననుకోవడం పొరపాటు. ఫర్దీన్‌కి సంస్కారముంది, ఎదుటివ్యక్తిని ఎలా కన్విన్స్ చెయ్యాలో తెలుసు. ఆ గుణమే నాకు నచ్చింది. ఫర్దీన్‌తో మాట్లాడుతుంటే పొద్దు తెలియదు. ఎంత సేపు మాట్లాడినా స్వీట్ నథింగ్సే! అంటోంది అమృత.

*(మరదే అమృత మధనం అంటే!)*



ఒక ఆలోచన లేదా?" సుభద్రమ్మ ఆవేశపడింది.

"సుభద్రా! ఎందుకు లేదు. నీకు చిన్నప్పట్నుంచి సమాజ సేవ, ప్రకృతి పరిశీలన, దైవారధన అంటే ఇష్టం కదా? పైగా సంగీతం అంటే కూడా నీకు ప్రాణం. చిన్నప్పుడు నేర్చుకున్నావు కూడా" అంతరాత్మ ప్రశ్నించింది.

అవును. ఆ రోజుల్లోనే మెట్రిక్ పాసయ్యింది సుభద్ర. సోషల్ వర్కంటే యాక్టివిటీస్ పిచ్చి. ఆ కార్యక్రమాల్లో పాల్గొని ఇంటికి ఆలస్యంగా వచ్చేది. తల్లి గడప దగ్గరే నిలబెట్టి తీవ్రంగా తిట్టేది. ఇలా రోడ్డమ్మట తిరిగితే నీకు పెళ్ళి అవుతుందా?" అనేది. సంగీతం పాడమని పండగలకి పబ్బాలకి చవితి, నవమి పందిళ్ళ వాళ్ళు అడిగితే సుభద్ర ఉత్సాహంగా పేరిచ్చేది. కాని దానికి తల్లి తండ్రీ ఒప్పుకునే వారు కాదు. "సంగీతం నేర్పించింది. పెళ్ళి చూపులకి గాని కచ్చేరీలు చెయ్యటానికి కాదు. మన ఇంటా వంటా ఇలాంటి పోకిళ్ళు లేవు" అని పేరు కొట్టేయించే వారు.

అలా సుభద్ర ప్రతి ఇష్టాన్ని మనస్సుని చంపేశారు. ఇంకా పెళ్ళి అయ్యాక ఇల్లే కైలాసం అయిపోయింది. పాడి పంట, మట్టి ఇల్లు, పొలం, అత్త మామ, మరదలు, ఆడబిడ్డలు.... ఇదే సరిపోయింది. నిత్యం వంటగదిలోనే తెల్లారేది. భర్త ప్రభుత్వ ఉద్యోగి. ఉదయం చీకటితో పట్నం వెళ్ళి రాత్రికి తిరిగి వచ్చేవాడు. వెంట తెచ్చుకున్న హార్మోని అటకెక్కింది. అత్త పాడొద్దనేది.

అదంతా గతం. నలభై ఏళ్ళు గడిచి పోయింది.

ఇప్పుడు పోయిన వాళ్ళు పోగా పిల్లలు పెద్ద వాళ్ళయి పెళ్ళిళ్లు పేరంటాలు జరిగి ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు. సుభద్రమ్మ భర్త గతించాడు. ఒంటరిదైంది. కొడుకులు ముగ్గురు వాళ్ళకి నచ్చిన చదువులు చదువుకుని, నచ్చిన అమ్మాయిల్ని పెళ్ళిళ్ళు చేసుకున్నారు. కోడళ్ళు కూడా బాగా చదివిన అమ్మాయిలు. ఉద్యోగాలు చేస్తున్నారు. భర్త పోయాక సుభద్రమ్మ కొన్నాళ్ళు కొడుకుల దగ్గరే వుంది. వాళ్ళు బాగా చూశారు. ఏ లోటు చెయ్యలేదు. పని కూడా కల్పించుకుని సుభద్రమ్మే చేసేది తప్పించి, పెద్దగా పని కూడా వుండేది కాదు. తింటం కూర్చోవటం సుభద్రమ్మకి నచ్చలేదు. వాళ్ళ ఇల్లు జైలు గోడలా, తను ఒక బందీలా అనిపించింది. ఆ మహానగరాల్లో ఒకరితో ఒకరు, ఇరుగు పొరుగులు కూడరు. ఎవరింట్లో వాళ్ళు ఉంటారు.

కాని సుభద్రమ్మకి పిచ్చెక్కినట్టయ్యింది. పల్లెలో పది మంది మధ్య బ్రతికిన మనిషి. పైగా సాంఘిక సేవ, సంగీతం, దైవభజనలు లాంటివి ఇష్టం, అవన్నీ అణగార్చుకుంది. కొడుకులు కోడళ్ళు మనవలు ఎవరి వ్యవహారంలో వాళ్ళు తలమునకలుగా వుంటారు. కాని తన మాట ఏమిటి? తన అభిప్రాయాలు ఆశయాల మాట ఏమిటి? పెళ్ళి కాకముందు తల్లీతండ్రి, పెళ్ళి అయ్యాక భర్త, అత్తమామలు, ఆ తరువాత పిల్లలు, వాళ్ళ బాగోగులు..... ఇంతేనా? తనకంటూ ఏం జీవితం లేదా? అసలు ఆ మాట ఎవ్వరైనా తనని అడిగారా?

తనకి గొంతెత్తి సంగీతం పాడుకోవటం, హార్మోని అనుగుణంగా వాయించటం ఇష్టం... పండగలకి పబ్బాలకి భజన కార్యక్రమాలు, సామూహిక పూజలు నిర్వహించటం ఇష్టం. చెట్లు, పిట్టలు పెంచడం ఇష్టం. కాని కొడుకుల దగ్గర వుంటే అవేమీ సాగటం లేదు. ఎప్పుడన్నా గొంతెత్తి ఓ కీర్తన పాడితే మనవలు మెడతిప్పి అరచేత్తో తొడ మీద బాదుతూ ఆఆఆ సరి..... అంటూ హేళన చేస్తున్నారు. వాళ్ళకి సినిమా పాటలు పాప్ సంగీతం ఇష్టం. తన సంగీతం చూసి పకపక నవ్వుతున్నారు. హేళన చేస్తున్నారు. ఇంకా పూజలు వ్రతాలు అంటే ముసల్దానికి చాదస్తం అంటున్నారు.

ఇలాంటివన్నీ సుభద్రమ్మ మనసులో మూగగా ఘోష పెడుతున్నాయి. కాని ఎవరికి చెప్పగలదు? ఈ చివరి దశలో అయినా కాస్త పేద సాదలకి సేవ చెయ్యటం, దైవ చింతన చెయ్యటం లాంటి కార్యక్రమాలు చెయ్యాలనిపిస్తుంది. కాని ఈ నగరంలో అది సాధ్యమా? ఇక మొక్కలు పెంచే అవకాశమే లేదు. అపార్టుమెంటులో జాగా లేదు. సుభద్రమ్మ పోరితే కోడలు ఓ ప్లాస్టిక్ కుండీలో తులసి మొక్కని నర్సరీ నుంచి కొనుక్కొని వచ్చింది.

సుభద్రమ్మ మనసు స్వంత ఇంటికి మళ్ళింది. "బ్రతుకంతా ఇతరుల చెప్పు చేతల్లో వారికి ఇష్టం వచ్చినట్లు నడవటమేనా?"

మనసు ఎదురు తిరిగింది.

"మళ్ళీ వస్తాను" అని చెప్పి స్వంత గ్రామం వచ్చేసింది. పాడుబడినట్లున్న ఇంటి తలుపులు తెరిచింది. కలకళ్లాడే ఇల్లు శిథిలాలయంలా అనిపించింది. పాలెగాళ్ళని పిలిచి పెరట్లో పెరిగిన పిచ్చి మొక్కలు అన్నీ తీయించి నేల తవ్వించింది.



## వక్ర భాష్యం

"నేను జీవితంలో కష్టపడి పై కొచ్చాను. కష్టాలంటే ఏవిటో తెలుసు. స్ట్రగుల్ అంటే ఏవిటో తెలుసు... అందుకే ఎవరయినా కష్టాల్లో ఉన్నారంటే స్పందిస్తాను. దీనికి వక్రభాష్యం పలుకుతుంది ఇండస్ట్రీ. అయినా నేను నా నైజం మార్చుకోను. నా మంచితనమే నన్ను పరిశ్రమకు దగ్గర చేసింది. ఆ మంచితనమే నన్ను అపుడపుడూ బాధ పెడుతుంది అంటున్నాడు గోవిందా.

*(మంచితనం అంటే ఖండోలా ట్రిప్‌లూ... కేండిల్ లైట్ డిన్నర్లూనా బాబూ?)*



## రామ లక్ష్మణులు



సన్నీ, బాబీలు ఎంతయినా అన్నదమ్ములు కదా! సన్నికి మార్కెట్ వచ్చేసరికి బాబీడియోల్‌ని రొమేంటిక్ హీరోగా ఫోకస్ చేస్తున్నాడు. ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో బాబీ చేసినట్లు రొమేన్సు నేను చెయ్యలేను... నేను యాక్షన్ హీరో, బాబీ రొమేంటిక్ హీరో. మేం ఇద్దరం ఒకరికొకరు పోటీ కాదు. మాకెవరూ పోటీలేరు అంటున్నాడు సన్నీ. ('గద్దర్' మత్తు దిగిన తరువాత ఈమాట చెప్పాలి)

పాడుపడ్డ మిద్దెని శుభ్రం చేయించి సున్నం కొట్టించింది. పైన మిద్దె గూళ్ళ నిండా పావురాలు కాపురం పెట్టాయి. కన్నుల పండుగలా అనిపించింది. జొన్నలు తెప్పించి వాటికి మేత వేసింది. వ్యవసాయ క్షేత్రం నుంచి రకరకాల మొక్కలు తెప్పించి పెరట్లో నాటించింది. బావిలో తియ్యని ఊట నీరు.

రెండు రోజుల్లో ఇల్లు పెళ్ళి ఇల్లులా కళకళ లాడింది. సుభద్రమ్మ వచ్చిందని తెలిసి, ఊళ్లో ఆవిడ చిన్నప్పటి స్నేహితురాళ్ళు వచ్చారు. నలభై ఏళ్ళ క్రితం వాళ్ళంతా ఆ ఊరి కొత్త కోడళ్ళు. ఇప్పుడు బామ్మలు అయ్యారు.

"సుభద్రమ్మా ఇల్లుకి ఇంత అలంకరణ చేస్తున్నావ్? కొడుకులు ఇక్కడే ఉంటారా?" అన్నారు.

"లేదు వాళ్లు పట్నం వదిలి రారు. నేను పట్నంలో బ్రతకలేను. ఇక నుంచి ఇక్కడే వుంటాను. మనందరం ఇక్కడ రోజూ కల్సుకుందాం. భజన కార్యక్రమాలు అవీ చేద్దాం" అంది.

వాళ్ళందరి ముఖాల్లో వెలుగు. తమకి ఒక తోడు దొరికిందన్న ఆనందం. కొడుకులు సరిగా చూడక పోవటంతో పస్తు చేసుకుని గుడి పంచన బ్రతుకుతున్న శాంతమ్మని సుభద్ర చేర దీసింది.

"ఇక నుంచి నువ్వు నాతో పాటే మా ఇంట్లో వుండు శాంతమ్మ. ఇద్దరం జతగా వుందాం. నీకు సంగీతం వచ్చుకదా? పిల్లలకి ఉచితంగా సంగీత పాఠాలు అవి చెప్దాం" అంది.

"అంతకంటేనా సుభద్రా. నువ్వు కలిగిన దానివి" అంది శాంతమ్మ.

ఆమె వయసు వాళ్ళంతా కూడారు. సంగీతం స్కూలు పెట్టింది. భజన మండలి పెట్టింది. మంగళవారం, శుక్రవారం సాయంత్రం ఉదయం అమ్మవారి గుళ్ళో లక్ష్మీ సహస్రనామ పారాయణం, కీర్తనలు పాడటం లాంటి కార్యక్రమాలు సుభద్రమ్మ ఆధ్వర్యంలో రూపు దిద్దుకున్నాయి.


పాతిక ముప్పై మంది ఆవిడ వెంట, ఆవిడ ఈడు వాళ్లు కూడారు. చిన్న పిల్లలు సంగీత పాఠాలు నేర్చుకుందుకు రాసాగారు.

ఇదివరక్కంటే ఊరు పెరిగింది. పంచాయితీ లైబ్రరీకి వెళ్ళటం, కాస్సేపు పుస్తకాలు చదువుకోటం. ఉదయం సాయంత్రం మొక్కలకి సంరక్షణ చెయ్యటం, పిట్టలకి తిండి పెట్టటం.... గొంతెత్తి సంగీతం పాడటం, అలవోకగా హార్మోని మెట్లు నొక్కటం, తన అనుచరులతో గుడి కార్యక్రమాలు చూడటం, వరదలు, ప్రమాదాలు లాంటివి దేశంలో సంభవించినప్పుడు తన బృందంతో ఊరంతా తిరిగి చందాలు, పాత బట్టలు లాంటివి స్వీకరించటం లాంటి ఎన్నో పనులు మొదలు పెట్టింది సుభద్రమ్మ. అంతవరకు తోచక ఒంటరి తనంతో బాధపడింది కాని, గ్రామం వచ్చిన మూడు నెల్లకి తీరిక లేనంత బిజీ అయిపోయింది. గ్రామంలో అందరూ సుభద్రమ్మని ప్రశంసించసాగారు. మరి కొందరు గ్రామ పెద్దలు తమ సహకారాన్ని అందిస్తామని, గ్రామ మహిళల అభివృద్ధి కొరకు చేయూతనిస్తామనీ ప్రత్యేకంగా సుభద్రమ్మ ఇంటికి వచ్చి పొగడసాగారు. తమ పిల్లల్ని సంగీత పాఠాలకి పంపించసాగారు.


సుభద్రమ్మకి ఎంతో ఆనందం వేసింది. కాని కొడుకులకి, కోడళ్ళకి నచ్చలేదు. "అందరూ ఏమనుకుంటారు? మేం మిమ్మల్ని ఇక్కడ సరిగా చూడకపోబట్టే మీరు గ్రామం తిరిగి వెళ్ళారని అనుకోరా? ఒంటరిగా అక్కడ వుండటం ఏమిటి? ఈ వయసులో ప్రజా సేవ, పేరు ప్రతిష్టలు జ్ఞాపకం వచ్చాయా? వ్యక్తిత్వం ఇన్నాళ్ళూ ఏమయ్యింది?"

ఇలా ఎన్నో అన్నారు.

తిరిగి వాళ్ళ దగ్గరకి వచ్చెయ్యమన్నారు. కానీ సుభద్రమ్మ వెళ్ళదలుచుకోలేదు. స్త్రీ వార్ధక్యంలో కొడుకుల దగ్గర వుండటమే సంప్రదాయం. నిజమే. కాని ఎన్ని సంప్రదాయాలు ఆచారాలు మారలేదు? కన్యాశుల్కం పోయింది. వరకట్నం వచ్చింది. బాల్య వివాహాలు పోయి శరదా యాక్టు వచ్చింది. సతీ సహగమనం పోయింది. వితంతు వివాహం వచ్చింది. వర్ణాంతర వివాహాలు వచ్చాయి. వంట గది దాటని ఆడది రాజ్యాలు ఏలుతోంది. భర్తతో గొడవలు వస్తే కోర్టుకి ఎక్కి విడాకులు తీసుకుని పిల్లల్తో వంటరిగా బ్రతుకుతోంది. లేదా మళ్ళీ పెళ్ళి చేసుకుంటోంది. ఇవన్నీ మన ఆచారాలా? ఇవన్నీ మన సంప్రదాయాలా? కాదే? అయినా కాలానుగుణంగా అన్ని సంప్రదాయాలు ఆచారాలు మారాయి. ఎందుకు? ఆడది కూడా మనిషే. ఆమెకే



## రాశి పెట్టుండొద్దూ!



అమితాబ్ కలలన్నీ కొడుకు అభిషేక్ మీదే. అభిషేక్‌కి ఓ మంచి హిట్ కావాలి. అందుకోసమే హిట్ డైరెక్టర్స్‌ని ఆశ్రయిస్తున్నాడు. కరణ్‌జోహార్ సంచలన దర్శకుడు. అభిషేక్‌తో ఓ సంచలన చిత్రం చెయ్యాలన్నది వీరిద్దరి ప్లాన్. ప్రక్కనే చాక్లెట్ బేబీలా చూస్తున్న అభిషేక్, బిగ్‌బి స్థాయికి ఎప్పుడు చేరుకుంటాడో రాసి పెట్టుండొద్దూ!

---

కోర్కెలు ఇష్టాలు ఉంటాయి అనేకదా? అలాంటప్పుడు చివరి రోజుల్లో ఇష్టం లేకపోయినా కొడుకుల పంచన జైలు పక్షిలా బ్రతకాలన్న ఆచారం ఎందుకు మారకూడదు? ఈ రోజు ఎందరో తల్లితండ్రులు కొడుకులు పట్టించుకోవటం లేదని వృద్ధాశ్రమాల్లో చేరుతున్నారు. మరి అది మాత్రం సంప్రదాయమా? కాదే? ఎంత సంప్రదాయం అయినా స్త్రీ తనకి నచ్చని జీవితం ఎందుకు గడపాలి? ఈ వయసులో పేరు కోసమో ప్రతిష్ట కోసమో తను ఈ కార్యక్రమాలు అన్నీ చెయ్యటం లేదు. తన మనసుకి ఇష్టమైన పన్లు చేస్తోంది. సంగీతం బడి నడపాలని తన కోరిక. సమాజానికి కాస్త సేవ చెయ్యాలని, పేదలకోసం ఏదన్నా చెయ్యాలని తన ఆరాటం. అదే చేస్తోంది. దైవ చింతన, భజనలు తనకి ఇష్టం. ఆలయాల సేవ తన అభిమతం. భర్త ద్వారా సంక్రమించిన ధనం తనకి ఉంది. ఆ ధనాన్ని తనకి నచ్చిన విధంగా ఉపయోగిస్తుంది. ఇవన్నీ వదిలి కొడుకులు పిలిచారని వాళ్ళ దగ్గరకి ఎందుకు వెళ్ళాలి? పెద్దవాళ్ళు చెప్పిన మాట పిల్లలు వినాలి. తనేదన్నా చెప్తే వాళ్ళు వింటున్నారా? "మీ నాన్న పోతే మాత్రం ఏమిటిరా? బంగారం లాంటి పొలాలు అమ్మటం ఎందుకు? నువ్వు పట్నంలో చేసేది వ్యాపారమేగా? ఇక్కడికి వచ్చెయ్యి. హాయిగా సొంత వ్యవసాయం చూసుకో" అంది పెద్ద కొడుకుతో - మరి వాడు విన్నాడా? లేదు. పొలాలు అమ్మి ఆ డబ్బు తన బిజినెస్‌లో పెట్టాడు.

చిన్నాడు సరే సరి. అసలు పల్లె అంటేనే వాడికి చిరాకు. వాడు ఉద్యోగం వదిలి పల్లెకి రానన్నాడు.

ఇంకా పెద్ద కోడలు ఉదయం పోయి సాయంత్రం వస్తుంది. ఆవిడకి ఉద్యోగం, వాడికి బోల్డు సంపాదన వుంది. నీకు వెనుక ఆస్తి ఉంది. ఇంకా ఉద్యోగం ఎందుకు. హాయిగా ఇంటి పట్టున వుండి పిల్లల్ని చూసుకో" అంది. కాని కోడలు విందా? "ఇంట్లో బోర్ అత్తయ్యా. నే చదివిన చదువంతా వృధా అవుతుంది. నాకు ఉద్యోగం అవసరం లేదు. నిజమే. కాని నాకు ఉద్యోగం చెయ్యటం ఇష్టం. తొందర్లో స్వంత ఇండస్ట్రీ పెడతాను" అంది.

మనుమలు మటుకు గుంట వెధవలు. తను ఏదన్నా చెప్తే వింటారా? "పో... నాన్నమ్మా నీదంతా చాదస్తం. నీకేం తెలియదు." అంటూ వీడియో గేములు ఆడతారు. ఇంగ్లీషు పాటలు పెట్టి మోతగా డాన్సులు చేస్తారు.

వాళ్ళందరూ - నిన్నగాక మొన్న పుట్టిన పిల్లలు సహితం - వాళ్ళ ఇష్టం ఏదో అలాగే వుంటున్నారు. అవేమీ వదులుకోవడానికి ఇష్టపడటం లేదు. పల్లెకి రావటం బొత్తిగా వాళ్ళకి నచ్చదు.

అలాంటప్పుడు తను తనకి నచ్చిన పల్లెని, ఇంటిని వదులుకుని వాళ్ళ దగ్గరకి ఎందుకు వెళ్ళాలి? తనకిష్టమైన పద్ధతులు వదులుకుని వాళ్ళు చెప్పిన విధంగా ఎందుకు బ్రతకాలి? నా ఇష్టం నాది. నా జీవితం నా డబ్బు నా ఇల్లు.... నాకు నచ్చిన రీతిలో నేను ఎందుకు వుండకూడదు? నా చరమాంకంలో నాకు నచ్చిన బ్రతుకు నేను ఎందుకు బతకకూడదు? నా మనసుకి నచ్చిన పన్లు నేను ఎందుకు చెయ్యకూడదు? బ్రతుకంతా ఎవరో చెప్పినట్లు నేను ఎందుకు వినాలి? ఎవరికోసమో నేను బ్రతకటం ఏమిటి! నాకు నచ్చినట్లు, నాకోసం నేను బ్రతుకుతాను. నా జీవితం నాది. నా ఇష్టం నాది అంతే."

సుభద్రమ్మ గట్టిగా నిర్ణయించుకుంది. కొడుకు రాసిన ఉత్తరం మడిచి గూట్లో పడేసింది. నన్ను చూడాలనిపిస్తే వాళ్ళే ఇక్కడికి వస్తారు. అంతే.

ధీమాగా లేచి జొన్నల డబ్బా గలగల్లాడిస్తూ నేల మీద గింజలు చల్ల సాగింది.

ముక్కుల్తో నేలని టకటకా కొడుతూ గింజల్ని ఆబగా పావురాలు ఏరుకుని తింటున్నాయి. పక్కనే గిన్నెలో పెట్టిన నీటిని గుట గుట తాగుతున్నాయి.

చీడీలకి అటు ఇటు పచ్చగా ఏపుగా రకరకాల మొక్కలు చల్లగాలికి తలలూపుతున్నాయి.

సుభద్రమ్మ తృప్తిగా వాటికేసి చూస్తూ వుండి పోయింది.

ఆమె గొంతులోంచి సన్నని తీగలా త్యాగరాజ కీర్తన అలలు అలలుగా సాగింది.

"చీమలో బ్రహ్మలో శివకేశ వాదులలో ప్రేమ మీద మెలగుచుండే బిరారు వహించి సీతా రామా నన్ను బ్రోవరా"

❋

